హైదరాబాద్-విజయవాడ రూట్‌లో ఆర్టీసీ బస్ చార్జీల్లో భారీ తగ్గింపు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్-విజయవాడ రూట్‌లో బస్ చార్జీల్లో భారీ తగ్గింపు ఇచ్చినట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి ఓ ప్రకటనలో తెలిపారు. గరుడ ప్లస్‌లో 30శాతం, ఈ-గరుడలో 26శాతం, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20శాతం, రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16శాతం చొప్పున డిస్కౌంట్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో తీసుకునే టికెట్లపై కూడా రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ



పారిశుధ్య కార్మికుడికి కిట్ అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివిధ కాలనీలలో పనిచేస్తోన్న జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ సబీహా బేగం సేఫ్టీ కిట్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శానిటేషన్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా పలు రకాల ఇన్ఫెక్షన్లకు ఎక్స్‌పోజ్ అవుతూ ఉంటారని, తమ ఆరోగ్య భద్రత అంశం కూడా పరిగణించాలని సూచించారు. క్రమం తప్పకుండా సేఫ్టీకిట్‌లలోని పరికరాలను ఉపయోగించి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కార్మికులకు చెప్పారు. కార్మికులకు పంపిణీ చేసిన కిట్‌లలో సబ్బులు, శానిటైజర్లు, రెయిన్ కోట్, రేడియం జాకెట్, తువాలు, మాస్కులు, గ్లోవ్స్, క్యాప్స్, షూస్, బ్యాగు, హెయిర్ ఆయిల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ సురేష్, ఎస్‌ఎఫ్‌ఏలు అరుణ్, నరేందర్, పర్వత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహీద్ షరీఫ్ బాబా, కృష్ణారావు, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, టీఆర్‌ఎస్ రాజు, యూసూఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన



పాఠశాల ప్రాంగణంలో దోమల మందు పిచికారీ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో కూకట్‌పల్లి సర్కిల్ ఉపకమిషనర్ ఆదేశాల మేరకు ఏఎంహెచ్ డాక్టర్ శ్రీనివాస్, సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్ ఎంటమాలజీ విభాగంతో కలిసి ప్రభుత్వ పాఠశాల, ఉజ్జయిని మహంకాళినగర్‌లో యాంటీలార్వల్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతీ ఇంటికి వెళ్లి నీటి నిల్వలను ఏఎల్‌ఓ టీం బృందాలు తనిఖీ చేశారు. వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు, ఇంటిలో ఎక్కువ రోజులు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని వారు సూచించారు. నీటి నిల్వలపై ఎప్పుడూ మూతలు ఉంచాలని, దోమకాటు ద్వారా డెంగ్యూ ఫీవర్, మలేరియా జ్వరం, బోదకాలు, మెదడువాపు వంటివి సోకే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కల్తీకల్లు బాధితులకు పరామర్శ



ప్రమీలను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీకాంత్

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కల్తీకల్లు తాగి 12 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా ప్రాణాపాయ స్థితిలో క్రియాటిన్ లెవెల్స్ పెరిగి, కిడ్నీలు దెబ్బతిని నిమ్స్, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ప్రమీల కల్తీకల్లు తాగి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెను మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించడంతో సోమవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న వారు అంతా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, రాము, మహమ్మద్, రషీద్, విష్ణు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు



ఎమ్మెల్యే గాంధీతో కొండాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన సభ్యులు

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన సభ్యులు సోమవారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండల సెక్రటరీ పబ్బ మల్లేష్‌గుప్తా, మండల మాజీ అధ్యక్షుడు గంప సత్యనారాయణగుప్త, కొండాపూర్ సంఘం నూతన అధ్యక్షుడు కామిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు, వల్లభ, ఉపాధ్యక్షుడు అర్థం సురేష్, అడిషనల్ సెక్రటరీ గంప సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కట్టర్ పేలి ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ కంపెనీలో ఇనుపరాడ్లు కట్ చేస్తుండగా గ్యాస్ కట్టర్ పేలి ఒకరు మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. కూకట్‌పల్లి పీఎస్ డీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. యూపీకి చెందిన ఎండీ మోబిన్ (24), జమీల్ అహ్మద్ (27) జీడిమెట్ల సుభాష్‌నగర్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సోమవారం కూకట్‌పల్లి ఐడీఎల్ కంపెనీలో పైపులను చిన్నచిన్న ముక్కలుగా కట్ చేస్తుండగా గ్యాస్ కట్టర్ పేలి రాడ్లు గుచ్చుకొని ఎండీ మోబిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. జమీల్ అహ్మద్‌కు గాయాలు కావడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పంపిణీకి సిద్ధంగా కొత్త రేషన్‌కార్డులు

- చివరిదశకు చేరుకున్న దరఖాస్తుల పరిశీలన
- ఇప్పటికే అర్హుల జాబితా సిద్ధం
- త్వరలోనే కార్డులు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కూకట్‌పల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో సుమారు 80వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలలో దరఖాస్తులు పరిశీలించిన అధికారులు అర్హులైన వారిని గుర్తించారు. అనర్హులుగా తేలినవారి దరఖాస్తులను ఇప్పటికే తిరస్కరించారు. మరికొన్ని చోట్ల పరిశీలన ఇంకా కొనసాగుతోంది. బడుగు బలహీనవర్గాలకు చెందిన ఎంతో మంది ఏళ్లగా నూతన రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలోనూ రేషన్‌కార్డుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారంతా ఇప్పుడు నూతన కార్డు కోసం ఎదురుచూస్తున్నారు.



బాలానగర్‌లో 7,200 మంది అర్హులు..

రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆగస్టు 10లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తుండడంతో సివిల్ సప్లై అధికారులు దానికి తగ్గట్టుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాలానగర్ ఏఎస్‌ఓ కార్యాలయం పరిధిలో 28,660 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 14,460 దరఖాస్తులను అధికారులను పరిశీలించారు. 7,200 మంది రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించారు. 3,860 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 3,400 రేషన్ కార్డులు పరిశీలిస్తున్నారు. అర్హులకు త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు.

అర్హులను గుర్తించాం

బాలానగర్ ఏఎస్‌వో పరిధిలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే అర్హులను గుర్తించాం. దరఖాస్తు దారులకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా కార్యాలయంలో సంప్రదించాలి. దళారులను ఆశ్రయించి మోసపోవద్దు. - కల్యాణ్, బాలానగర్ ఏఎస్‌వో

అధికారులకు కృతజ్ఞతలు



రేషన్‌కార్డు కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాం. ఇప్పటికే చాలాసార్లు దరఖాస్తు చేసుకున్నాం. అయితే ఇప్పుడు లబ్ధిదారుల లిస్ట్‌లో మా పేరు రావడం పట్ల చాలా ఆనందంగా ఉంది. నిజమైన అర్హులను గుర్తించి ఎంపిక చేస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. - చీర్ల మంగమ్మ, మూసాపేట

మూసాపేట పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీలు



పీహెచ్‌సీలో డాక్టర్ మౌనికతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

కూకట్‌పల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఫీవర్ సర్వే కొనసాగుతుండా, ప్రతిరోజూ ఎంతమంది రోగులు పీహెచ్‌సీకి వస్తున్నారంటూ రికార్డులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు. సోమవారం మూసాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరితో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న డాక్టర్ మౌనికతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఏఎన్‌సీ, షుగర్, బీపీ పరీక్షలు ఎలా జరుగుతున్నాయి. మలేరియా, డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహిస్తున్నారా లేదా అని రికార్డులు పరిశీలించారు. కాలం చెల్లిన మందులను గుర్తించాలని, టీబీ రోగులు ఎంతమంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ పరిశీలించి జరుగుతున్న పరీక్షలపై ఆరా తీశారు. రోజు ఎంతమందికి రక్త పరీక్షలు చేస్తున్నారు గర్భిణుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడగడంతో డీఎమ్‌అండ్‌హెచ్‌వో అధికారి డాక్టర్ ఉమాగౌరి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను వివరించారు. యూపీహెచ్‌సీ బోర్డు అందరికీ కనిపించేలా పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

అక్షిత్‌రెడ్డి మృతదేహం వెలికితీత



మొండికత్వలో గల్లంతైన అక్షిత్‌రెడ్డి మృతదేహాన్ని వెలికితీసిన డీఆర్‌ఎఫ్ సిబ్బంది

రాజేంద్రనగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న ఈసా కాలువ మొండి కత్వ వద్ద ఆదివారం స్నేహితులతో కలిసి ఫొటోలు దిగడానికి వెళ్లి గల్లంతైన అక్షిత్‌రెడ్డి(20) మృతదేహాన్ని సోమవారం డీఆర్‌ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం అనంతరం యువకుని మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. జీడిమెట్ల జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన రవీందర్‌రెడ్డి కుమారుడు అజీజ్‌నగర్‌లోని వీజేఐటీలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న అక్షిత్‌రెడ్డి తన స్నేహితులైన రోహిత్, పవన్, అనిల్‌తో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య వాటర్ ఫాల్స్‌ను చూడటానికి వెళ్లి ఫొటోలు దిగుతూ ఈసా కాలువలో పడిన విషయం తెలిసిందే. కుమారుని మృతదేహాన్ని చూసి అక్షిత్‌రెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి బోరున విలపించారు.

మొండి కత్వ వైపు ఎవరూ వెళ్లొద్దు: ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో

జనచైతన్య వాటర్ పాల్స్ అంటు ప్రచారంలో ఉన్న ఈసా కాలువ పై గల మొండి కత్వ వద్దకు ఎవరూ వెళ్లకూడదని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. మొండి కత్వ ప్రాంతం ప్రమాదకరంగా ఉందన్నారు.

ప్లాస్టిక్‌తో మానవాళి మనుగడకు ప్రమాదం

- డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజాబాబు
- కాలుష్యాన్ని నియంత్రించాలంటూ 4కే వాక్



కార్యక్రమంలో మాట్లడుతున్న రాజాబాబు



4కే వాక్‌లో పాల్గొన్న ప్రకృతి ప్రేమికులు

గచ్చిబౌలి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకంతో మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని పలువురు వక్తలు అన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ డీఆర్‌డీఓ, ఇకోపాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4కె ఇకో వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజాబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడడం వల్ల గాలి, నీరు కలుషితం అవుతున్నాయని, పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్ తరాల మనుగడ చాలా కష్టతరమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలను ప్రజలకు వివరించే ప్రయత్నాలు చేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడకంతో ఢిల్లీ లాంటి పెద్ద నగరాల్లో గాలీ పీల్చలేని పరిస్థితులు వస్తున్నాయంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, కేవలం అవగాహనతోనే మార్పు తీసుకురావచ్చన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా ఇతర మార్గాలను వెతుక్కోవాలని ఆయన సూచించారు. ప్రకృతి వనం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన గాలి, నీరు కావాలంటే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శాస్త్రవేత్త వీరబ్రహ్మం, పైడేశ్వరరావు, సురేష్ గౌడ్, సినీ నటుడు బాల ఆదిత్య, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

అటవీ జాతి మొక్కలను పెంచాలి: వెంకట్‌రెడ్డి



శిక్షణలో పాల్గొన్న అధికారులు, రైతులు తదితరులు

పేట్ బషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అటవీ జాతి మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ డైవర్సిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ దూలపల్లిలోని బయో డైవర్సిటీ సెంటర్‌లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్‌ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై 3 రోజుల పాటు నిర్వహించనున్న వర్క్ షాపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన నర్సరీలు అందుబాటులో లేక రైతులు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. భారతదేశంలో టింబర్‌కు మంచి డిమాండ్ ఉండడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. శ్రీగంధాన్ని ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని గుర్తు చేశారు. నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వల్ల ఈ లోటును తీర్చుకోవచ్చన్నారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే కలపకు నేడు ఎంతో డిమాండ్ ఉందని, టేకు, వెదురు, సరుగుడు, మహాగణి వంటి కల్పజాతి మొక్కలకు తెలంగాణ వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుందని చెప్పారు. శ్రీగంధం, ఎర్రచందనం వంటి లాభదాయకమైన చెట్లను పెంచడం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో సైంటిస్టులు డా.స్వప్నెంద్ పట్నాయక్, పంకజ్ సింగ్, శివప్రసాద్, డైవర్సిటీ సిబ్బంది, రైతులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ భూమిని కాపాడండి

దుండిగల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దుండిగల్, గండిమైసమ్మ మండల పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకు కేటాయించిన భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా. మల్లారెడ్డి తహసీల్దార్‌ను కోరారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి ట్రైబర్ వెల్ఫేర్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తర్జన భర్జన..!

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్‌లోని వార్డు కార్యాలయంలో అధికారుల తీరుపై డీసీ ఇస్లావత్ సేవ ఆరా తీశారు. "వార్డు కార్యాలయాల్లో అధికారులేరి..?" అనే శీర్షికతో సోమవారం ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. అధికారుల తీరుపై డీసీ ఇస్లావత్ సేవ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఉన్న అధికారులను ఆయా వార్డులకు సర్దుబాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తానని డీసీ తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్‌కు ఆరు, ఇంజనీరింగ్‌కు మూడు, రెవెన్యూ విభాగానికి ఒకటి చొప్పున మొత్తం పది ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని ఆన్‌లైన్ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ అధికారులకు ఫార్వార్డు చేశామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 43, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 60, బజ్జిమిర్చి 65, కాకరకాయ 26, బీరకాయ 35, క్యాబేజీ 15, బీన్స్ 60, క్యారెట్ 45, గోబిపువ్వు 20, దొండకాయ 28, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 43, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 13, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడదుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



బ్లాక్‌బోర్డులకు రంగులు వేస్తున్న ఏడీపీ ఇండియా ప్రతినిధులు

ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులకు పెయింటింగ్

రాయదుర్గం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఏడీపీ ఇండియా కమ్యూనిటీ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులకు పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని బోర్డులకు బ్లాక్‌కలర్ వేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. బ్లాక్ బోర్డులను పునరుద్ధరించడం ద్వారా వేలాదిమంది పిల్లలకు అభ్యాస వాతావరణం పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీపీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్, మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ వేముపల్లి పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

షాపూర్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సూరారం డివిజన్‌లోని స్కందానగర్‌లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బోనాల వేడుకల్లో బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దొడ్ల ఆంజనేయులు, ముకుందరావు, రవికుమార్, సుధాకర్, డేవిడ్, బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏసురత్నం

నిజాంపేట్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వారి జీతాలను సకాలంలో చెల్లించాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ ఎండీ. సాబేర్ అలీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికులకు సమయానికి వేతనాలు రావడం లేదని ఆరోపించారు. ఇల్లు లేని నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ శాఖ అధ్యక్షుడు యాదయ్య, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

జీడిమెట్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. షాపూర్‌నగర్‌లో సోమవారం వారు మాట్లాడుతూ ప్రజల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయడంతో పాటు వారి డాక్టరేట్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శులు శ్రీనివాస్, స్వామి, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహారెడ్డి, యాదయ్య తదతరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో దోమల మందు పిచికారీ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

దోమల నివారణపై అవగాహన

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో కూకట్‌పల్లి సర్కిల్ ఉపకమిషనర్ ఆదేశాల మేరకు ఏఎంహెచ్ డాక్టర్ శ్రీనివాస్, సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్ ఎంటమాలజీ విభాగంతో కలిసి ప్రభుత్వ పాఠశాల, ఉజ్జయిని మహంకాళినగర్‌లో యాంటీలార్వల్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతీ ఇంటికి వెళ్లి నీటి నిల్వలను ఏఎల్ఓ టీం బృందాలు తనిఖీ చేశారు. వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు, ఇంటిలో ఎక్కువ రోజులు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని వారు సూచించారు. నీటి నిల్వలపై ఎప్పుడూ మూతలు ఉంచాలని, దోమకాటు ద్వారా డెంగ్యూ ఫీవర్, మలేరియా జ్వరం, బోధకాలు, మెదడువాపు వంటివి సోకే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రమీలను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్

కల్తీకల్లు బాధితురాలికి పరామర్శ

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కల్తీకల్లు తాగి 12 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా ప్రాణాపాయ స్థితిలో క్రియాటిన్ లెవెల్స్ పెరిగి, కిడ్నీలు దెబ్బతిని నిమ్స్, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ప్రమీల కల్తీ కల్లు తాగి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెను మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించడంతో సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న వారు అంతా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, రాము, మహమ్మద్, రషీద్, విష్ణు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



బ్లాక్‌బోర్డులకు రంగులు వేస్తున్న ఏడీపీ ఇండియా ప్రతినిధులు

ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులకు పెయింటింగ్

రాయదుర్గం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఏడీపీ ఇండియా కమ్యూనిటీ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులకు పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని బోర్డులకు బ్లాక్‌కలర్ వేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. బ్లాక్‌బోర్డులను పునరుద్ధరించడం ద్వారా వేలాదిమంది పిల్లలకు అభ్యాస వాతావరణం పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీపీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్, మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ వేముపల్లి పాల్గొన్నారు.

హైదరాబాద్-విజయవాడ రూట్‌లో ఆర్టీసీ బస్ ఛార్జీల్లో భారీ తగ్గింపు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్-విజయవాడ రూట్‌లో బస్ ఛార్జీల్లో భారీ తగ్గింపు ఇచ్చినట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి ఓ ప్రకటనలో తెలిపారు. గరుడ ప్లస్‌లో 30శాతం, ఈ-గరుడలో 26శాతం, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20శాతం, రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16శాతం చొప్పున డిస్కౌంట్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో తీసుకునే టికెట్లపై కూడా రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డెలివరీ బాయ్‌పై దాడి.. ముగ్గురి రిమాండ్

జీడిమెట్ల, జూలై 28(ఆంధ్రజ్యోతి): అకారణంగా ఓ డెలివరీ బాయ్‌పై దాడిచేసిన ముగ్గురు ఆకతాయిలను జగద్గిరిగుట్ట పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట ప్రాంతంలోని దేవమ్మబస్తీకి చెందిన శ్రీకాంత్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 7న పాపిరెడ్డినగర్‌లో డెలివరీ ఇవ్వడానికి వెళ్లాడు. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్‌నగర్‌కు చెందిన కడం వసంత్, ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన అర్జున్‌గౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు అకారణంగా శ్రీకాంత్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు పరారీలో ఉన్న ముగ్గురు యువకులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న శ్రీశైలంగౌడ్

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు మంజూరైన రూ.ఐదు లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురుగు పడుతున్న బియ్యం

- సన్నబియ్యం పంపిణీతో దుకాణాల్లోనే ఉండిపోయిన దొడ్డుబియ్యం
- వెనక్కితీసుకోవాలని కోరుతున్న డీలర్లు
- సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి
- పట్టించుకోని అధికారులు

గచ్చిబౌలి, జూలై 28(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలంలో రేషన్ డీలర్ల సమస్యలు వర్ణనాతీతం. ప్రభుత్వం నెలనెలా ఇవ్వాల్సిన కమీషన్ గత మూడు నెలలుగా ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. షాపుల అద్దెలు, లేబర్ జీతాలు చెల్లించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నామని పలువురు డీలర్లు వాపోయారు. శేరిలింగంపల్లి మండలం పరిధిలో మొత్తం 53 షాపులు ఉన్నాయి. డీలర్లకు రోజురోజుకు ఖర్చులు పెరిగిపోతున్నాయని, హమాలీ, గుమస్తా జీతాలు, షాపు కిరాయి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఖర్చులు భరించాల్సి వస్తుందని చెబుతున్నారు. డీలర్లకు ఇచ్చే కమీషన్ చాలా తక్కువని, అది కూడా సమయానికి ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు వాపోయారు. రేషన్ షాపులను నిర్వహించడం తలకు మించిన భారం అవుతుందని విచారం వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగంతో బతుకు దెరువు కోసం రేషన్ డీలర్‌షిప్ తీసుకుంటే ప్రతి నెలా ఖర్చులు పోయి మిగిలేది అప్పులేనని వారు తెలిపారు. చేసేది పెద్ద వ్యాపారం అనుకుంటారు కానీ చౌకధరల దుకాణం పెట్టి అప్పులపాలు కావాల్సి వస్తుందని పలువురు డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీలర్ల సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని, ఎవరికి చెప్పినా లాభం లేదని చాలా మంది డీలర్‌షిప్పులను రద్దు చేసుకుంటున్నారని అంటున్నారు.

అప్పుల బాధతో ఇబ్బందులు

అప్పుల బాధకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కొందరు డీలర్లు వాపోతున్నారు. ఇప్పటికే మూడు నెలల కమీషన్ కోసం రాష్ట్ర పౌర సరఫారాల శాఖ కమిషనర్‌ను కలిశామని, డీలర్ల సమస్యలు పౌర సరఫరాల శాఖ అధికారులందరికీ తెలిసినా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటారని వారు చెబుతున్నారు. శేరిలింగంపల్లిలోనూ ఇటీవల కొంతమంది డీలర్లు రద్దుచేసుకునేందు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా డీలర్లకు రావాల్సిన మూడు నెలల కమీషన్ వెంటనే విడుదల చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో సరఫరా చేసిన దొడ్డుబియ్యం డీలర్ల వద్ద పురుగులు పడుతున్నాయని వీటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని చెప్పిన అధికారులు అలసత్వం వహిస్తున్నారని అంటున్నారు. మండలంలోని సుమారు 53 మంది డీలర్ల వద్ద బియ్యం ముక్కిపోయి, పురుగు పట్టి పనికి రాని స్థితిలో ఉన్నాయని, వాటి వల్ల డీలర్లు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అధికారులు వెంటనే దొడ్డు బియ్యం వెనక్కి తీసుకోవాలని డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

కమీషన్ విడుదల చేయాలి

రేషన్ డీలర్ల సమస్యలు ఏ అధికారి పట్టించుకోరు. వారికి ఇచ్చే కమీషన్లు సమయానికి ఇవ్వకపోవడంతో చాలా మంది డీలర్లు అప్పుల పాలవుతున్నారు. ముఖ్యంగా దొడ్డుబియ్యం సమస్య ఉంది. వాటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని చెప్పిన అధికారులు ఇప్పుడు వాటి ఊసే ఎత్తడంలేదు. ఇప్పటికే అవి ముక్కిపోయి పురుగులు పట్టి ఉన్నాయి. ఆ నష్టం ఎవరు భరించాలి. వెంటనే దొడ్డుబియ్యాని వెనక్కి తీసుకోవాలి. ఇవ్వాల్సిన మూడు నెలల కమీషన్ వెంటనే విడుదల చేయాలి.

- యాదాగౌడ్, శేరిలింగంపల్లి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు

దొడ్డుబియ్యం వెనక్కి తీసుకుంటాం

డీలర్ల వద్ద ఉన్న దొడ్డుబియ్యాన్ని త్వరలో వెనక్కి తీసుకుంటాం. రాష్ట్రంలో టెండర్ల పిలిచి డీలర్ల వద్ద మిగిలిపోయిన బియ్యాన్ని తీసుకునే ప్రక్రియ జరుగుతుంది. త్వరలో మండలంలోనూ తీసుకుంటాం. మూడు నెలల కమీషన్ ఇవ్వాల్సి ఉంది. త్వరలోనే విడుదల చేస్తాం.

- పుల్లయ్య, ఏఎస్ఓ, శేరిలింగంపల్లి మండలం



ఓ రేషన్ షాపులో నిల్వ ఉన్న దొడ్డుబియ్యం బస్తాలు

ప్లాస్టిక్‌తో మానవాళి మనుగడకు ప్రమాదం

- డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజాబాబు
- కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు 4కే వాక్ నిర్వహణ



4కే వాక్‌లో పాల్గొన్న ప్రకృతి ప్రేమికులు

గచ్చిబౌలి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకంతో మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని పలువురు వక్తలు అన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ డీఆర్‌డీఓ, ఇకోపాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4కె ఇకో వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజాబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడడం వల్ల గాలి, నీరు కలుషితం అవుతున్నాయని, పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్ తరాల మనుగడ చాలా కష్టతరమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలను ప్రజలకు వివరించే ప్రయత్నాలు చేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడకంతో ఢిల్లీ లాంటి పెద్ద నగరాల్లో గాలీ పీల్చలేని పరిస్థితులు వస్తున్నాయంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, కేవలం అవగాహనతోనే మార్పు తీసుకురావచ్చన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా ఇతర మార్గాలను వెతుక్కోవాలని ఆయన సూచించారు. ప్రకృతి వనం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన గాలి, నీరు కావాలంటే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శాస్త్రవేత్త వీరబ్రహ్మం, పైడేశ్వరరావు, సురేష్ గౌడ్, సినీ నటుడు బాల ఆదిత్య, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

శేరిలింగంపల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని శారద పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణంలో సమతుల్యత లోపించి మానవ జీవితం అస్తవ్యస్తం అవుతుందన్నారు.



ఎమ్మెల్యే గాంధీతో కొండాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన సభ్యులు

ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన సభ్యులు సోమవారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండల సెక్రటరీ పబ్బ మల్లేష్‌గుప్తా, మండల మాజీ అధ్యక్షుడు గంప సత్యనారాయణగుప్త, కొండాపూర్ సంఘం నూతన అధ్యక్షుడు కామిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు, వల్లభ, ఉపాధ్యక్షుడు అర్థం సురేష్, అడిషనల్ సెక్రటరీ గంప సంతోష్ పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుడికి కిట్ అందజేస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ

అల్లాపూర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివిధ కాలనీలలో పనిచేస్తోన్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ సబీహ బేగం సేఫ్టీ కిట్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శానిటేషన్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా పలు రకాల ఇన్ఫెక్షన్‌లకు ఎక్స్‌పోజ్ అవుతూ ఉంటారని, తమ ఆరోగ్య భద్రత అంశం కూడా పరిగణించాలని సూచించారు. క్రమం తప్పకుండా సేఫ్టీకిట్‌లలోని పరికరాలను ఉపయోగించి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కార్మికులకు చెప్పారు. కార్మికులకు పంపిణీ చేసిన కిట్‌లలో సబ్బులు, శానిటైజర్లు, రెయిన్ కోట్, రేడియం జాకెట్, తువాలు, మాస్కులు, గ్లోవ్స్, క్యాప్స్, షూస్, బ్యాగు, హెయిర్ ఆయిల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ సురేష్, ఎస్ఎఫ్ఏలు అరుణ్, నరేందర్, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహీద్ షరీఫ్ బాబా, కృష్ణారావు, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, టీఆర్ఎస్ రాజు, యూసుఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మూసాపేట పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీలు



పీహెచ్‌సీలో డాక్టర్ మౌనికతో మాట్లాడుతున్న కలెక్టర్

కూకట్‌పల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఫీవర్ సర్వే కొనసాగుతుందా, ప్రతిరోజూ ఎంతమంది రోగులు పీహెచ్‌సీకి వస్తున్నారంటూ రికార్డులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పరిశీలించారు. సోమవారం మూసాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరితో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న డాక్టర్ మౌనికతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఏఎన్‌సీ, షుగర్, బీపీ పరీక్షలు ఎలా జరుగుతున్నాయి. మలేరియా, డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహిస్తున్నారా లేదా అని రికార్డులు పరిశీలించారు. కాలం చెల్లిన మందులను గుర్తించాలని, టీబీ రోగులు ఎంతమంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ పరిశీలించి జరుగుతున్న పరీక్షలపై ఆరా తీశారు. రోజు ఎంతమందికి రక్త పరీక్షలు చేస్తున్నారు గర్భిణుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడగడంతో డీఎమ్అండ్‌హెచ్‌వో అధికారి డాక్టర్ ఉమాగౌరి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను వివరించారు. యూపీహెచ్‌సీ బోర్డు అందరికీ కనిపించేలా పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

అటవీ జాతి మొక్కలను పెంచాలి: వెంకట్‌రెడ్డి



శిక్షణలో పాల్గొన్న అధికారులు, రైతులు

పేట్ బషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అటవీ జాతి మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ డైవర్సిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ దూలపల్లిలోని బయో డైవర్సిటీ సెంటర్‌లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్‌ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై 3 రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన నర్సరీలు అందుబాటులో లేక రైతులు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. భారతదేశంలో టింబర్‌కు మంచి డిమాండ్ ఉండడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. శ్రీగంధాన్ని ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, నాణ్యమైన నర్సరీల ఏర్పాటుతో ఈ లోటును తీర్చుకోవచ్చన్నారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే కలపకు నేడు ఎంతో డిమాండ్ ఉందని, టేకు, వెదురు, సరుగుడు, మహాగని వంటి కల్పజాతి మొక్కలకు తెలంగాణ వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. శ్రీగంధం, ఎర్ర చందనం వంటి లాభదాయకమైన చెట్లను పెంచితే రైతులు మంచి ఆదాయం పొందుతున్నారన్నారు. డా.స్వప్నెంద్ పట్నాయక్, పంకజ్ సింగ్, శివప్రసాద్, డైవర్సిటీ సిబ్బంది, రైతులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హరిచందన

హైదరాబాద్ సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం అమీర్‌పేట్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్.. సీహెచ్‌సీలో ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్‌లను పరిశీలించారు. అలాగే పోస్ట్ ఆపరేషన్ వార్డును సందర్శించి బాలింతలు, బిడ్డలకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని, రోగులకు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో చిన్నచిన్న మరమ్మతులుంటే సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. డెంగీ కేసులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే టెస్టులు చేపట్టి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం అక్కడి నుంచి పీహెచ్‌సీకి వెళ్లి వైద్య సేవలపై ఆరా తీశారు. మురికివాడల్లో ఫీవర్ సర్వేలు చేపట్టాలని సూచించారు. కాగా, ఖైరతాబాద్‌లోని జవహర్‌నగర్ నుంచి ప్రమాదకర స్థితిలో సీహెచ్‌సీకి వచ్చిన గర్భిణికి అత్యవసర సేవలందించి తల్లి బిడ్డను రక్షించిన వైద్య బృందాన్ని కలెక్టర్ అభినందించారు. డీసీహెచ్ డాక్టర్ సూర్యశ్రీ, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, సూపరింటెండెంట్ ఎంకే రౌఫ్, ఆర్ఎంఓ వినాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న, తహసీల్దార్ పద్మ సుందరి పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏసురత్నం

కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

నిజాంపేట్, జూలై 28(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వారి జీతాలను సకాలంలో చెల్లించాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ ఎండీ. సాబేర్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు సమయానికి వేతనాలు రావడం లేదన్నారు. ఇల్లు లేని నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ నిజాంపేట్ శాఖ అధ్యక్షుడు యాదయ్య, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షిత్‌రెడ్డి మృతదేహం వెలికితీత



అక్షిత్‌రెడ్డి మృతదేహం

రాజేంద్రనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న ఈసా కాలువ మొండి కత్వ వద్ద ఆదివారం స్నేహితులతో కలిసి ఫొటోలు దిగడానికి వెళ్లి గల్లంతైన అక్షిత్‌రెడ్డి(20) మృతదేహాన్ని సోమవారం డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం అనంతరం యువకుని మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన రవీందర్‌రెడ్డి కుమారుడు అక్షిత్‌రెడ్డి అజీజ్‌నగర్‌లోని వీజేఐటీలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. తన స్నేహితులైన రోహిత్, పవన్, అనిల్‌తో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య వాటర్ ఫాల్స్‌ను చూడటానికి వెళ్లి ఫొటోలు దిగుతూ ఈసా కాలువలో పడిన విషయం తెలిసిందే. కుమారుని మృతదేహాన్ని చూసి అక్షిత్‌రెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి బోరున విలపించారు.

మొండి కత్వ వైపు ఎవరూ వెళ్లొద్దు: ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో

జనచైతన్య వాటర్ ఫాల్స్ అంటు ప్రచారంలో ఉన్న ఈసా కాలువ పై గల మొండి కత్వ వద్దకు ఎవరూ వెళ్లకూడదని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. మొండి కత్వ ప్రాంతం ప్రమాదకరంగా ఉందన్నారు.

ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోశాధికారి ఎన్నిక



అలెగ్జాండర్‌తో స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ నేతలు

బంజారాహిల్స్, జూలై 28(ఆంధ్రజ్యోతి): తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోశాధికారిగా టీవీ అలెగ్జాండర్(అలెక్స్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలెగ్జాండర్ తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్‌లో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు సోమవారం ఫెడరేష్ కార్యాలయంలో ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. అనంతరం ఇందిరానగర్‌లోని స్టంట్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టంట్ డైరెక్టర్స్, స్టంట్ ఆర్టిస్టులు అలెగ్జాండర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ సినీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టంట్ యూనియన్ అధ్యక్షుడు పి.ఎస్.బాజి, ట్రెజరర్ రమేష్ రాజా, సలహాదారు నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జెల్లా మధుసూదన్, జి.మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎం.అశోక్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సర్కారు బడి

- పాఠశాలలో బెంచీలు కరువు
- కూలిన ప్రహరీ .. శిథిలమైన మూత్రశాలలు
- పాఠశాల మైదానంలో మద్యం సీసాలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు
- ఇదీ అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల పరిస్థితి



బెంచీలు లేక కింద కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు



అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల

కుత్బుల్లాపూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం చింతల్ అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతామని, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌలిక వసతులను కల్పిస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా.. ఆచరణలో శూన్యంగా కనిపిస్తోంది. తరగతి గదుల్లో విద్యార్థులకు కనీసం కూర్చోడానికి బెంచీలు కరువయ్యాయి. మైదానంలో మద్యం సీసాలు కనిపిస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలల మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నా.. విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దాతలైనా ముందుకు వచ్చి పాఠశాలను తీర్చిదిద్దితే బాగుంటుందని పేరెంట్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



కూలిపోయిన పాఠశాల ప్రహరీ

అరకొర వసతులు..

విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించడమే ధ్యేయంగా రెండు దశాబ్దాల క్రితం అంబేడ్కర్‌నగర్‌లో రెండు గదులతో కూడిన రెండు భవనాలను అందులో ఒక భవనం పాతబడింది. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో 65 నుంచి 75 మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో అందరికి సరిపోయేలా బెంచీలు లేక కొందరు కింద కూర్చొని చదువుకుంటున్నారు. పాఠశాలకు ఒకే గది ఉండడంతో 1-5 తరగతి పిల్లలను ఒకే చోట కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగాయి. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో కొందరు మద్యం తాగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం మత్తులో కొందరు ఓ సింక్, మూత్రశాల తలుపును ధ్వంసం చేశారని, మ్యాన్‌హోల్ పైకప్పు ఐరన్‌ది కావడంతో తస్కరించారు.

దాతల కోసం ఎదురుచూపు

అంబేడ్కర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు ఒక అదనపు గది, 15 బెంచీలు అవసరమున్నాయి. ఉపాధ్యాయులు సరిపోవడం లేదని, విద్యా వలంటీర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. కనీసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ పాఠశాలను అభివృద్ధి చేస్తే మంచిగా చదువుకుంటామని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పాఠశాల ఆవరణలో పగిలిపోయిన మద్యం సీసాలు



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు మంజూరైన రూ.ఐదు లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు నిధులు మంజూరు చేయాలి

- యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

షాపూర్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ డిమాండ్ చేశారు. యూఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉన్న పలు సంక్షేమ ప్రభుత్వ హాస్టళ్లను సోమవారం సందర్శించారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ భూమిని కాపాడండి

- బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి



ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న మల్లారెడ్డి

దుండిగల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దుండిగల్, గండి మైసమ్మ మండల పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకు కేటాయించిన భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా. మల్లారెడ్డి తహసీల్దార్‌ను కోరారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి ట్రైబల్ వెల్ఫేర్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏసురత్నం

మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

నిజాంపేట్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వారి జీతాలను సకాలంలో చెల్లించాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ ఎండీ. సాబేర్ అలీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికులకు సమయానికి వేతనాలు రావడం లేదని ఆరోపించారు. ఇల్లు లేని నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ శాఖ అధ్యక్షుడు యాదయ్య, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

జీడిమెట్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. షాపూర్‌నగర్‌లో సోమవారం వారు మాట్లాడుతూ ప్రజల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయడంతో పాటు వారి డాక్టరేట్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శులు శ్రీనివాస్, స్వామి, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహారెడ్డి, యాదయ్య తదతరులు పాల్గొన్నారు.

హైదరాబాద్-విజయవాడ రూట్‌లో ఆర్టీసీ బస్ చార్జీల్లో భారీ తగ్గింపు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్-విజయవాడ రూట్‌లో బస్ చార్జీల్లో భారీ తగ్గింపు ఇచ్చినట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి ఓ ప్రకటనలో తెలిపారు. గరుడ ప్లస్‌లో 30శాతం, ఈ-గరుడలో 26శాతం, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20శాతం, రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16శాతం చొప్పున డిస్కౌంట్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో తీసుకునే టికెట్లపై కూడా రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ



పారిశుధ్య కార్మికుడికి పీపీఈ కిట్ అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివిధ కాలనీలలో పనిచేస్తోన్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ సబీహా బేగం సేఫ్టీ కిట్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శానిటేషన్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా పలు రకాల ఇన్ఫెక్షన్‌లకు ఎక్స్‌పోజ్ అవుతూ ఉంటారని, తమ ఆరోగ్య భద్రత అంశం కూడా పరిగణించాలని సూచించారు. క్రమం తప్పకుండా సేఫ్టీకిట్‌లలోని పరికరాలను ఉపయోగించి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కార్మికులకు చెప్పారు. కార్మికులకు పంపిణీ చేసిన కిట్‌లలో సబ్బులు, శానిటైజర్లు, రెయిన్ కోట్, రేడియం జాకెట్, తువాలు, మాస్కులు, గ్లోవ్స్, క్యాప్స్ షూస్, బ్యాగు, హెయిర్ ఆయిల్ ఉన్నాయి. ఎస్ఆర్‌పీ సురేష్, ఎస్ఎఫ్ఏలు అరుణ్, నరేందర్, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహీద్ షరీఫ్ బాబా, కృష్ణారావు, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అటవీ జాతి మొక్కలను పెంచాలి: వెంకట్‌రెడ్డి



శిక్షణలో పాల్గొన్న అధికారులు, రైతులు తదితరులు

పేట్ బషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అటవీ జాతి మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ డైవర్సిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ దూలపల్లిలోని బయో డైవర్సిటీ సెంటర్‌లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్‌ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై 3 రోజుల పాటు నిర్వహించనున్న వర్క్ షాపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన నర్సరీలు అందుబాటులో లేక రైతులు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. భారతదేశంలో టింబర్‌కు మంచి డిమాండ్ ఉండడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. శ్రీగంధాన్ని ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని గుర్తు చేశారు. నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వల్ల ఈ లోటును తీర్చుకోవచ్చన్నారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే కలపకు నేడు ఎంతో డిమాండ్ ఉందని, టేకు, వెదురు, సరుగుడు, మహాగణి వంటి కల్పజాతి మొక్కలకు తెలంగాణ వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుందని చెప్పారు. శ్రీగంధం, ఎర్ర చందనం వంటి లాభదాయకమైన చెట్లను పెంచడం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో సైంటిస్టులు డా.స్వప్నెంద్ పట్నాయక్, పంకజ్ సింగ్, శివప్రసాద్, డైవర్సిటీ సిబ్బంది, రైతులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



డీసీ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ తదితరులు

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

కుత్బుల్లాపూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డీఈ నర్సింహ అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లో ఆరు, గాజులరామారం సర్కిల్‌లో నాలుగు ఫిర్యాదులు వచ్చినట్టు డీసీ మల్లారెడ్డి తెలిపారు.

జలమండలి ప్రజావాణిలో 9 ఫిర్యాదులు..

పేట్‌బషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 9 ఫిర్యాదులు వచ్చినట్టు జీఎం మాధవి తెలిపారు.

వైకుంఠధామానికి స్థలం కేటాయించాలి

నిజాంపేట్: హిందువుల వైకుంఠధామానికి 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ సోమవారం అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే, బాచుపల్లిలోని వీఎన్ఆర్ విద్యా సంస్థల్లో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

మూసాపేట పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీలు



పీహెచ్‌సీలో డాక్టర్ మౌనికతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

కూకట్‌పల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఫీవర్ సర్వే కొనసాగుతుందా, ప్రతిరోజూ ఎంతమంది రోగులు పీహెచ్‌సీకి వస్తున్నారంటూ రికార్డులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పరిశీలించారు. సోమవారం మూసాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరితో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న డాక్టర్ మౌనికతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఏఎన్‌సీ, షుగర్, బీపీ పరీక్షలు ఎలా జరుగుతున్నాయి. మలేరియా, డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహిస్తున్నారా లేదా అని రికార్డులు పరిశీలించారు. కాలం చెల్లిన మందులను గుర్తించాలని, టీబీ రోగులు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ పరిశీలించి జరుగుతున్న పరీక్షలపై ఆరా తీశారు. రోజు ఎంతమందికి రక్త పరీక్షలు చేస్తున్నారు గర్భిణుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడగడంతో డీఎమ్అండ్‌హెచ్‌వో అధికారి డాక్టర్ ఉమాగౌరి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను వివరించారు. యూపీహెచ్‌సీ బోర్డు అందరికీ కనిపించేలా పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

ప్లాస్టిక్‌తో మానవాళి మనుగడకు ప్రమాదం

- డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజాబాబు
- కాలుష్యాన్ని నియంత్రించాలంటూ 4కే వాక్



4కే వాక్‌లో పాల్గొన్న ప్రకృతి ప్రేమికులు

గచ్చిబౌలి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకంతో మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని పలువురు వక్తలు అన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ డీఆర్‌డీఓ, ఇకోపాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4కే ఇకో వాక్ నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డా. రాజాబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడడం వల్ల గాలి, నీరు కలుషితం అవుతున్నాయని, పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్ తరాల మనుగడ చాలా కష్టతరమవుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకంతో ఢిల్లీ లాంటి పెద్ద నగరాల్లో గాలీ పీల్చలేని పరిస్థితులు వస్తున్నాయంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, కేవలం అవగాహనతోనే మార్పు తీసుకురావచ్చన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా ఇతర మార్గాలను వెతుక్కోవాలని ఆయన సూచించారు. ప్రకృతి వనం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన గాలి, నీరు కావాలంటే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శాస్త్రవేత్త వీరబ్రహ్మం, పైడేశ్వరరావు, సురేష్ గౌడ్, సినీ నటుడు బాల ఆదిత్య, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

షాపూర్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సూరారం డివిజన్‌లోని స్కందానగర్‌లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ముకుందరావు, రవికుమార్, సుధాకర్, డేవిడ్, బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డెలివరీ బాయ్‌పై దాడి.. ముగ్గురి రిమాండ్

జీడిమెట్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అకారణంగా ఓ డెలివరీ బాయ్‌పై దాడిచేసిన ముగ్గురు ఆకతాయిలను జగద్గిరిగుట్ట పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట ప్రాంతంలోని దేవమ్మబస్తీకి చెందిన శ్రీకాంత్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 7న పాపిరెడ్డినగర్‌లో డెలివరీ ఇవ్వడానికి వెళ్లాడు. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్‌నగర్‌కు చెందిన కడం వసంత్, ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన అర్జున్‌గౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు అకారణంగా శ్రీకాంత్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు పరారీలో ఉన్న ముగ్గురు యువకులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అక్షిత్‌రెడ్డి మృతదేహం వెలికితీత

రాజేంద్రనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న ఈసా కాలువ మొండి కత్వ వద్ద ఆదివారం స్నేహితులతో కలిసి ఫొటోలు దిగడానికి వెళ్లి గల్లంతైన అక్షిత్‌రెడ్డి(20) మృతదేహాన్ని సోమవారం డీఆర్‌ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం అనంతరం యువకుని మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన రవీందర్‌రెడ్డి కుమారుడు అక్షిత్‌రెడ్డి అజీజ్‌నగర్‌లోని వీజేఐటీలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. తన స్నేహితులైన రోహిత్, పవన్, అనిల్‌తో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య వాటర్ ఫాల్స్‌ను చూడటానికి వెళ్లి ఫొటోలు దిగుతూ ఈసా కాలువలో పడిన విషయం తెలిసిందే. కుమారుని మృతదేహాన్ని చూసి అక్షిత్‌రెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి బోరున విలపించారు.

మొండి కత్వ వైపు ఎవరూ వెళ్లొద్దు : ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో

జనచైతన్య వాటర్ పాల్స్ అంటు ప్రచారంలో ఉన్న ఈసా కాలువ పై గల మొండి కత్వ వద్దకు ఎవరూ వెళ్లకూడదని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. మొండి కత్వ ప్రాంతం ప్రమాదకరంగా ఉందన్నారు.

డ్రైనేజీ.. లీకేజీ



కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ బస్టాండ్ నుంచి కేఎంజే కాలనీకి వెళ్లే రహదారిలో కేఎం పాండు విగ్రహం వద్ద 4 రోజులుగా మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు లీకవుతుంది. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

- కుత్బుల్లాపూర్, ఆంధ్రజ్యోతి

గుంతలను పూడ్చండి



గాజులరామారంలోని రామ్‌కీ అపార్టుమెంట్, మహాదేవపురం గణేష్ ఆలయం సమీపాల్లో ఉన్న రోడ్డుపై మట్టి కొట్టుకుపోయింది. ఈ రహదారిపై వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

- గాజులరామారం, ఆంధ్రజ్యోతి

కల్తీకల్లు బాధితులకు పరామర్శ



ప్రమీలను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్

హైదర్‌నగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కల్తీకల్లు తాగి 12 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా ప్రాణాపాయ స్థితిలో క్రియాటిన్ లెవెల్స్ పెరిగి, కిడ్నీలు దెబ్బతిని నిమ్స్, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ప్రమీల కల్తీకల్లు తాగి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెను మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించడంతో సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింధం శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న వారు అంతా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, రాము, మహమ్మద్, రషీద్, విష్ణు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.